ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా

శనివారం | 09-05-2026 | పేజీలు : 05






## 28 అడుగుల ఏకశిలా హనుమాన్

జడ్చర్ల, (విజన్ ఆంధ్ర) మే 8:జడ్చర్ల పట్టణ సమీపంలోని పివిఆర్ ఎస్టేట్‌లో శనివారం జరగనున్న ఏకశిలా హనుమంతుడి ప్రాణప్రతిష్ఠతో పర్యాటక పటంలోకి మరో కొత్త ఆధ్యాత్మిక కేంద్రం చేరబోతోంది. ఇప్పటికే ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతున్న జడ్చర్ల పట్టణం మరో మైలురాయిని చేరుకోనుంది. పెద్దగుట్టపై శ్రీ రంగనాయక స్వామి, పట్టణ నడిబొడ్డున వెంకటేశ్వర స్వామి, శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి, అయ్యప్ప స్వామి దేవాలయాలు, సమీప గంగాపూర్‌లో శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం,

2 పేజీలో...

## సమీకృత సముదాయాన్ని వ్యాపారస్థులు సద్వినియోగం చేసుకోవాలి..

ప్రారంభోత్సవంలో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్‌సురభి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్తకాపు శివసేనారెడ్డి,



వనపర్తి విజన్‌ఆంధ్ర బ్యూరో మే08:సకల సదుపాయాలతో రూపొందించిన సమీకృత మార్కెట్ సముదాయాన్ని వ్యాపారస్థులు, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి కోరారు. వనపర్తి పట్టణంలోని పాత మార్కెట్ యార్డు ప్రాంతంలో నూతనంగా సకల సదుపాయాలత నిర్మించిన సమీకృత మార్కెట్ సముదాయంలోని మొదటి అంతస్తులో శుక్రవారం రిజిస్ట్రేషన్ అస్యూరెన్స్ కార్యాలయాన్ని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్తకాపు శివసేనారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ మాధవితో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సమీకృత మార్కెట్ సముదాయం పూర్తి అయి దాదాపు సంవత్సరం పైగా అవుతున్నప్పటికీ షాపుల అద్దె ఎక్కువగా ఉండటంతో



2 పేజీలో...

## లంచం తీసుకుంటూ సిబిఐ అధికారులకు దొరికిపోయిన ఇన్స్పెక్టర్ పోస్టల్ గోపీనాథ్




వనపర్తి విజన్ ఆంధ్ర బ్యూరో మే 08:లంచం తీసుకుంటూ పోస్టల్ ఇన్ స్పెక్టర్ సిబిఐకి వనపర్తి జిల్లా లో దొరికిపోయారు.పెద్ద మొత్తంలో జీతాలు వస్తున్నా.. అంతటితో సంతృప్తి చెందకుండా చేతి వాటం ప్రదర్శించిన వనపర్తి పోస్టల్ సబ్ ఇన్ స్పెక్టర్ గోపీనాథ్ ను సీబీఐ అధికారులు పట్టుకున్న ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. బాధితులు తెలిపిన వివరాల ఉద్యోగులు అదనంగా చేసే విధులకు రావాల్సిన అదనపు డబ్బులు గత మూడు సంవత్సరాలుగా నిలిచిపోయాయి. ఇటీవల ఉన్నతాధికారులు అదనంగా విధులు నిర్వహించిన ఉ

3 పేజీలో...




5 పేజీలో...

## మత్స్యకారులకు అన్ని రకాలుగా సహకారం




వనపర్తి విజన్ ఆంధ్ర బ్యూరో మే 08:మత్స్యకారులకు అన్ని రకాలుగా సహకారం అందించి, వారికి అవసరమైన సౌకర్యాలను కల్పించి, చేపల ఉత్పత్తిలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడమే ప్రభుత్వ లక్ష్యం అని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం నాగవరం శివారులోని రైతు వేదికలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవాల్లో


2 పేజీలో...

## పురపాలక సంఘం పాలకవర్గానికి ఘనంగా వీడ్కోలు



అచ్చంపేట, మే 8(విజన్ ఆంధ్ర ):అచ్చంపేట పురపాలక సంఘం పాలకవర్గం పదవి కాలం ముగియడంతో శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో

## ఎల్ ఓ సి. లెటర్ ను అందజేత



-ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి

2 పేజీలో...

## వరి కొనుగోలు చేయాలని రోడ్డెక్కిన రైతులు



తాసిల్దార్ తో వాదన కు దిగిన రైతన్న

పెబ్బేరు, మే 8(విజన్ ఆంధ్ర ):పెబ్బేరు మార్కెట్ యార్డులో వరి ధాన్యం కొనుగోలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని శుక్రవారం రైతులు మార్కెట్ యార్డ్ ఎదురుగా ఉన్న రహదారిపై పెద్ద ఎత్తున్న ఆందోళనకు దిగారు. మార్కెట్ యార్డ్ కు తీపుకొచ్చిన వరి ధాన్యం కొనుగోలు విషయంలో

2 పేజీలో...

## స్మశాన వాటిక ప్రహరీ నిర్మాణానికి రూ.5 లక్షల ప్రొసీడింగ్ అందజేత

– ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), మే 08: కల్వకుర్తి పట్టణంలోని రఘుపతిపేట రోడ్డులో గల స్మశాన వాటికకు ప్రహరీ నిర్మాణం చేపట్టేందుకు ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి రూ.5 లక్షలు మంజూరు చేస్తూ ప్రొసీడింగ్ కాపీని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శుక్రవారం అందజేశారు.గతంలో స్మశాన వాటికకు ప్రహరీ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కల్వకుర్తి పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు వాస శేఖర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే, కల్వకుర్తి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంజూరైన నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని

2 పేజీలో...

1 పేజీ తరువాయి



## మత్స్యకారులకు అన్ని రకాలుగా సహకారం

భాగంగా జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో మత్స్యకార రైతులకు అనేక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి తో పాటు, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారులకు అన్ని రకాలుగా సహకారం అందించి, వారికి అవసరమైన సౌకర్యాలను కల్పించి, చేపల ఉత్పత్తిలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడమే ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. చేపల్లో అత్యధికంగా ప్రోటీన్ ఉండడం కారణంగా వైద్యులు చేపలు తినడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని సిఫారసు చేస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలో అందరికీ మంచి చేపలను అందించేలా చర్యలు చేపడతామన్నారు. జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో మత్స్యకారులు చేపల విక్రయాలు చేసుకునేందుకు వారికి కావాల్సిన సౌకర్యాలు ఏమున్నా తమను సంప్రదించవచ్చని, అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సౌకర్యాలను మత్స్యకారులు వినియోగించుకొని మంచి దిగుబడి సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. మత్స్యకారులకు మొబైల్ వాహనాలు, సబ్సిడీ అతి తక్కువ వడ్డీ రేటు తో రుణాలు సహా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. అదేవిధంగా వనపర్తి నల్లచెరువు కట్టపై గంగమ్మ తల్లి దేవాలయాన్ని పూర్తిస్థాయిలో నిర్మించుకునేందుకు సహకరిస్తామని తెలిపారు. నల్ల చెరువు కట్ట టూరిజానికి హబ్ మాదిరి కానుందని ఇప్పటికే ఓపెన్ జిమ్ సహా ప్రజలకు కావాల్సిన పలు సౌకర్యాలు అక్కడ ఉన్నాయని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న ముదిరాజులకు పెద్దపీట వేయాలని ఆలోచనతో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని మంత్రివర్గంలో చోటు కల్పించి సమున్నత స్థానం ఇచ్చారని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవాల్లో భాగంగా చేపల వ్యాధుల నియంత్రణపై అవగాహన కార్యక్రమం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని మత్స్యకారులు దిగుబడి పెంచుకునేందుకు మెలకువలు తెలుసుకోవాలని సూచించారు. కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా మస్యకారులకు అతి తక్కువ వడ్డీతో రుణాలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మత్స్యకారులు చేపలు విక్రయించుకోవడానికి అందుబాటులో ఉన్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమానికి పెబ్బేరు ఫిషరీస్ కళాశాల నుంచి వచ్చిన ప్రొఫెసర్ల నుంచి రైతులకు ఏమైనా సలహాలు సూచనలు కావాలంటే తెలుసుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా గోపాల్పేట మండలం చాకలి పల్లి గ్రామానికి చెందిన మహిళా పారిశ్రామిక సహకార సంఘానికి ధ్రువపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి లక్ష్మప్ప, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, పెబ్బేరు మత్స్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ దేవానంద్, సిఎస్సి ప్రతినిధి మాలిక్, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లాలోని మస్స్యకార సహకార సంఘాల నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

1 పేజీ తరువాయి

## 28 అడుగుల ఏకశిలా హనుమాన్

మలయాళ స్వామి ఆశ్రమం, కుర్వగడ్డ పల్లి వద్ద పర్వవేదీశ్వర స్వామి, గొల్లపల్లి వద్ద లలితాంబికా దేవి, బండమీదిపల్లి దగ్గర పంచలింగాల ఆలయాలతో ధార్మిక కేంద్రంగా పేరొందిన ఈ ప్రాంతానికి తలమానికంగా ఇప్పుడు 28 అడుగుల ఏకశిలా హనుమాన్ విగ్రహం నిలువబోతోంది. ఈ ప్రాంతంలోనే అత్యంత పెద్దదైన 28 అడుగుల ఏకశిలా హనుమాన్ విగ్రహ ఆవిష్కరణతో జడ్చర్ల ఆధ్యాత్మిక, ధార్మిక కేంద్రంగానే కాక ప్రముఖ పర్యాటక క్షేత్రంగానూ విరాజిల్లనుంది. ఇప్పటికే ఉన్న ఆలయాల సమూహానికి ఈ విగ్రహం కిరీటంలా నిలవనుంది. విగ్రహ ప్రతిష్ఠాపకులైన ప్రముఖ హృద్రోగ నిపుణులు డాక్టర్ పెరుమాళ్ళ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రంగనాయకుడు, వేంకటేశుడు, అయ్యప్ప, సత్యనారాయణ స్వామి, పంచలింగాలు, చెన్నకేశవుడు, పర్వవేదీశ్వరుడు, లలితాంబిక వంటి దేవతామూర్తులు కొలువైన ఈ పుణ్యభూమిలో హనుమంతుని ఏకశిలా విగ్రహాన్ని నెలకొల్పడం తమ అదృష్టమని, ఈ ప్రాంతంలో ఆధ్యాత్మికతను పెంపొందించడంతోపాటు జడ్చర్లను దక్షిణ భారతదేశంలోనే ప్రముఖ పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఈ 28 అడుగుల విగ్రహ ప్రతిష్ఠాపన చేపట్టామని అన్నారు. ఈ ఘట్టంతో జడ్చర్ల ఆధ్యాత్మిక పర్యాటక రంగంలో కొత్త అధ్యాయానికి నాంది పడనుంది. ఈ క్షేత్ర దర్శనానికి భక్తులు, పర్యాటకులు అధిక సంఖ్యలో తరలిరానున్నారు.

## కొనుగోలు చేయాలని రోడ్డెక్కిన రైతులు

1 పేజీ తరువాయి

రోజులు గడుస్తున్న కొనుగోలు చేయడానికి ఎవరు రావడం లేదన్నారు. రాత్రిళ్ళు ధాన్యం వద్దనే పడుకోవలసిన పరిస్థితి ఏర్పడుతున్నాదని వాపోయారు. అధికారుల తీరును చూసి అలసిపోయి తమ సమస్యకు పరిష్కారం ఒకటే మార్గం అని రైతులు రోడ్డు ఎక్కమని తెలిపారు. ఈవిషయం తెలుసుకొన్ని అక్కడికి చేరుకున్న తాసిల్దార్‌ను చుట్టుముట్టి తమకు జరుగుతున్న అన్యాయాన్ని ఆయన మీకు వివరించారు. అధికారులతో మాట్లాడి తమ సమస్య పరిష్కరించాలని రైతుల డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రైతులకు మద్ధతుగా నిలిచిన బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కేంద్రాల్లో పోసి నెల రోజులు అయినా కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదని, తక్షణమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో 408 కొనుగోలు కేంద్రాలు అవసరం ఉండగా కేవలం 287 కేంద్రాలు మాత్రమే ఉన్నాయని ధాన్యం పోసుకోవడానికి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఎన్నో మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం 5000 మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరించారని ఇది ప్రభుత్వం యొక్క విఫలం అని అన్నారు. ధాన్యం కొనకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున్న ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఎండలు ఎక్కువగా ఉండటం వల్ల కొనుగోలు కేంద్రాల దగ్గర కాపు కాస్తూ వడదెబ్బకు గురిఅయ్యి,అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు.వరి ధాన్యం తేమ 17శాతం ఉండాల్సి ఉండగా ఎక్కువగా ఎండి 9 శాతానికి వస్తుందని,తేమ పూర్తిగా తగ్గితే బియ్యం మొత్తం నూక అవుతుందని,రాత్రి పగలు ఇక్కడే ఉండాల్సి వస్తుందని,. కొనుగోలు కేంద్రాల దగ్గర ఎవరు పట్టించుకోవడంలేదని,ఎండలు ఎక్కువగా ఉన్నాయని,తాగడానికి కనీసం నీళ్ల సదుపాయం కూడా లేదనిరైతులు ఆవేదనను వ్యక్తం చేశారు. ఉరుములు మెరుపులు వస్తున్నాయి వర్షం వస్తే ధాన్యం మొత్తం తడిసిపోతుందని భయంగా ఉందని తెలిపారు. హమాలీల కొరత ఉందిని బీహార్ వాళ్ళను తెచ్చుకోమని చెప్తున్నారని నెలరోజుల నుండి దాన్యం నిర్లక్ష్యం చేయకుండా తూకాలు వేస్తే ఇప్పుడు హమాలీల కొరత ఉండేది కాదని ఒకేసారి మొత్తం ధాన్యం ఎత్తాలంటే ఇబ్బంది అవుతుంది.తూకం చేసిన ధాన్యం లారీలు ఎత్తుకు పోయి మిల్లుల దగ్గర దించేటప్పుడు క్వింటాల్కు దాదాపు 5 కిలోలు తరుగు తీస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని తొందరగా వరి ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల పక్షాన బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, సాయి రెడ్డి,తదితరులు పాల్గొని రైతులకు మద్దతు ఇచ్చారు.

2 పేజీ తరువాయి

## ఎల్ ఓ సి. లెటర్ ను అందజేత

గద్వాల మే 08(విజన్ ఆంధ్ర):జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల టౌన్ 8వ వార్డ్ చెందిన నవనీత్ నామిని లక్ష్మన్న కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 7 లక్షల రూపాయలు ఎల్ ఓ సి. లెటర్ ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వెంకటమ్మ, సర్పంచ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

1 పేజీ తరువాయి

## స్మశాన వాటిక ప్రహరీ నిర్మాణానికి రూ.5 లక్షల ప్రొసీడింగ్ అందజేత

అందించారు.ఈ సందర్భంగా స్మశాన వాటిక అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి ఆర్యవైశ్య జిల్లా, పట్టణ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ వావిలా సంజీవ్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ శాన్వాజ్ ఖాన్, ఆర్యవైశ్య మహాసభ నాయకులు బచ్చు రామకృష్ణ, గందె రవి, గుబ్బ కిషన్, పాపిశెట్టి ప్రసాద్, అప్పయిపల్లి శ్రీను, బొమ్మ ఆంజనేయులు, దాచేపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత సముదాయాన్ని వ్యాపారస్థులు సద్వినియోగం చేసుకోవాలి..



1 పేజీ తరువాయి

షాపులు తీసుకోడానికి వ్యాపారస్తులు ఎవరు ముందుకు రాలేదన్నారు. పరిస్థితిని గమనించి జిల్లా కలెక్టర్ తో సమన్వయం చేసుకొని నిర్ణయించిన రేట్లలో సగానికి తగ్గించి ప్రతిపాదనలు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావును పంపించగా ప్రతిపాదనలు ఆమోదించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సమీకృత మార్కెట్ లో షాపులు పొంది ప్రార్భోత్సవాలు చేసుకున్న రిజిస్ట్రేషన్ కార్యాలయ సిబ్బంది, దస్తావేజు లేఖరులకు శుభాకాంక్షలు తెలిపారు. సమీకృత మార్కెట్ సముదాయంలో ఇంకా డిమాండు ఉందని, జిల్లా కలెక్టర్ తో మాట్లాడి అవసరమైన వారందరికీ షాపులు కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమీపంలో ఉన్న టౌన్ హాల్ ను సైతం వినియోగంలోకి తీసుకువస్తామని దాని చుట్టూ ఉన్న ఖాళీ స్థలంలో బంగారు షాపులను నిర్మించి ఇక్కడే గోల్డ్ బజార్ ఏర్పాటుకి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం కొన్ని వసతి గృహాలు అద్దె భవనాల్లో ఉన్నాయని, త్వరలోనే ప్రభుత్వ భవనాల్లోకి మార్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు . స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్తకాపు శివసేనారెడ్డి మాట్లాడుతూ సమీకృత మార్కెట్ సముదాయంలో షాపులు పొందిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ దాదాపు ఒకటిన్నర సంవత్సరాల నుండి నిరుపయోగంగా పడిఉన్న సమీకృత మార్కెట్ సముదాయాని శాసన సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకోవడం వల్ల షాపు ధరలు తగ్గించి లాటరీ పద్ధతి ద్వారా పారదర్శకంగా షాపుల కేటాయింపు చేయడం జరిగిందన్నారు. సామాన్యంగా గ్రౌండ్ ఫ్లోర్ లో ఉన్న షాపులకు మాత్రమే డిమాండు ఉంటుందనీ కానీ పై అంతస్తులో తీసుకోడానికి సామాన్యంగా ఎవరు ఇష్టపడరు అన్నారు. అందుకే పై అంతస్తులో రిజిస్ట్రేషన్ శాఖ పెట్టడం వల్ల డిమాండు పెరిగి అన్ని షాపులకు డిమాండు పెరిగిందన్నారు. పట్టణం మధ్యలో సమీకృత మార్కెట్ ఉండటం చాలా బాగుందని తెలిపారు. వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత పాలకులు అసంపూర్తిగా వదిలిన భవనానికి దాదాపు 23 లక్షలు అదనంగా ఖర్చు చేసి ట్రాన్స్ ఫార్మా సైతం ఏర్పాటు చేసి నేడు వినియోగంలో తెచ్చినందుకు శాసన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాధవి, జిల్లా రిజిస్ట్రార్ ఫణీంద్ర, సబ్ రిజిస్ట్రార్ చంద్రశేఖర్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

2 పేజీ తరువాయి


## పురపాలక సంఘం పాలకవర్గానికి ఘనంగా వీడ్కోలు

చైర్మన్ కౌన్సిలర్లకు సభ్యులకు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఐదు సంవత్సరాలు పదవి కాలంలో ఉండి ఎన్నో కార్యక్రమాలు నిర్వర్తించి విజయవంతంగా పదవి కాలం ముగిసిన సందర్భంగా పాలకవర్గానికి చైర్మన్ సభ్యులకు శాలువలతో సన్మానం చేసి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ చేతుల మీదుగా వారికి జ్ఞాపకార్థకంగా మెమొంటోళ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవిలో ఉన్నా లేకున్నా పట్టణంలో ఆయా అవార్డుల సంబంధించిన బాధ్యులు తాజా కౌన్సిలర్లు ప్రజల సమస్యలను వార్డుల సమస్యలను ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని అచ్చపేట పట్టణ అభివృద్ధికి దోదపడాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మురళి తాజా మాజీ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు శైలజ రెడ్డి అన్ని వార్డు కౌన్సిలర్ కో ఆప్షన్ నెంబర్లు తదితరులు పాల్గొన్నారు

## పశువుల అక్రమ రవాణా నివారణకు పటిష్ట చర్యలు.

–పశువుల అక్రమ రవాణాపై సమాచారం అందించాలి

–నారాయణపేట డిఎస్పి నల్లపు లింగయ్య



నారాయణపేట, మే 8 (విజన్ ఆంధ్ర): రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా ఎక్కడైనా గోవుల అక్రమ రవాణా జరిగితే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. శుక్రవారం నారాయణపేట టౌన్ పోలీస్ స్టేషన్లో బజరంగ్దళ్ విహెచ్పి బీజేవైఎం గో రక్షకుల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.గోవులను తరలిస్తున్న వాహనాలను అడ్డుకోవడం, గొడవలకు దిగడం వంటి చర్యలకు పాల్పడవద్దని డీఎస్పీ హెచ్చరించారు.ఈ సందర్భంగా డీఎస్పీ నల్లపు లింగయ్య మాట్లాడుతూ బక్రీద్ పండుగ నేపథ్యంలో పశువుల అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎక్కడైనా అనుమానాస్పదంగా పశువుల అక్రమ రవాణా జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్కు లేదా డయల్ 100కు సమాచారం అందించాలని తెలిపారు.అలాగే ఎట్టి పరిస్థితుల్లోనూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకూడదని, శాంతి భద్రతలకు భంగం కలగకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.పశువుల అక్రమ రవాణాలను అరికట్టేందుకు జిల్లా పరిధిలో 06 బార్డర్ చెక్పోస్టులు, ఒక అంతర్ జిల్లా చెక్పోస్ట్ ఏర్పాటు చేసి నిరంతరం నిఘా నిర్వహిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని శాంతియుత సమాజ నిర్మాణమే పోలీసుల ధ్యేయమని డిఎస్పి తెలిపారు.సమావేశంలో నారాయణపేట సీఐ శివశంకర్, టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ–2 గాయత్రి, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, గో రక్షక కమిటీ అధ్యక్షులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఆర్థికాభివృద్ధిలో పాడి పరిశ్రమ కీలక పాత్ర



వనపర్తి విజన్ ఆంధ్ర బ్యూరో మే 08:గ్రామీణ ఆర్థికాభివృద్ధిలో పాడి పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తుందని, పశువులకు సమయానికి టీకాలు, ఆరోగ్య పరీక్షలు చేయించడం అవసరం అని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు కీమ్యా నాయక్ పేర్కొన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక, 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక, రైతు వారోత్సవాల్లో భాగంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పెబ్బేరు పీవీసీలో మెగా ఫెర్టిలిటీ అండ్ హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కీమ్యా నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శిబిరంలో పశువులకు వంధ్యత్వ నివారణ చికిత్సలు, ఆరోగ్య పరీక్షలు, నులిపురుగుల నివారణ మందుల పంపిణీ నిర్వహించారు. అలాగే పశుపోషక రైతులకు పశుగ్రాస విత్తనాలు, ఖనిజ మిశ్రమాలు పంపిణీ చేశారు. రైతుల్లో పశు సంవర్ధకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,పశువులకు సమయానికి టీకాలు, ఆరోగ్య పరీక్షలు చేయించడం అవసరం అని తెలిపారు. పశువుల ఆరోగ్య పరిరక్షణతో పాటు పాల ఉత్పత్తి పెంపు లక్ష్యంగా ఇటువంటి శిబిరాలు రైతులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వెంకటయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రత్యేక అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ , ఏఎంసీ చైర్మన్, వైద్యులు, పారావెట్స్, శాఖ సిబ్బంది, గోపాలమిత్రలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సెల్ఫ్ ఎన్యుమరేషన్ లో ప్రతి ఒక్కరు వివరాలు నమోదు చేసుకోవాలి

– జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి




వనపర్తి విజన్ ఆంధ్ర బ్యూరో మే 08:సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియను వేగవంతం చేసి అత్యధిక శాతం ప్రజలు, ప్రభుత్వ సిబ్బంది అందులో పాల్గొని తమ వివరాలను నమోదు చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర జనగణన అధికారి భారతి హోళికేరి అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జన గణన ప్రక్రియపై కలెక్టర్లకు ఆమె పలు కీలక సూచనలు చేశారు. జనగణన ప్రక్రియలో పాల్గొనబోయే సిబ్బందికి అందరికి శిక్షణ పూర్తి చేసి, అటెండెన్స్ వివరాలను అప్డేట్ చేయాలని సూచించారు. వనపర్తి జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో పాటుగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్ హాజరయ్యారు. కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులతో మాట్లాడుతూ, జనగణన ప్రక్రియలో పాల్గొనబోయే సిబ్బందికి శిక్షణ పూర్తి చేసి అటెండెన్స్ అప్డేట్ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియను వేగవంతం చేసి అత్యధిక శాతం ప్రజలు, ప్రభుత్వ సిబ్బంది అందులో పాల్గొని తమ వివరాలను నమోదు చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సిబ్బంది ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ లో పాల్గొని వివరాలు నమోదు చేయాలని ఆ దిశగా సంబంధిత జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం రెండు రోజులే గడువు ఉన్న నేపథ్యంలో వీలైనంత ఎక్కువమంది ఇందులో పాల్గొనేలా చూడాలన్నారు. సమావేశంలో సిపిఓ హరికృష్ణ, జెడ్పి సీఈవో యాదయ్య, డిఎల్పిఓ రఘునాథ్, డిప్యూటీ సీఈఓ రామ మహేశ్వర్, మత్స్యశాఖ అధికారి లక్ష్మప్ప, డివైస్ ఓ సుధీర్ రెడ్డి ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంటవేసిన మొక్కజొన్నలను వెంటనే గోదాములకు తరలించాలి



అయిజ మే 08(విజన్ ఆంధ్ర):జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో బీఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య శుక్రవారం మొక్కజొన్న రైతులు పడుతున్న కష్టాలను చూసి వారి దగ్గరికి వెళ్లి మొక్కజొన్న రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూరైతు పండించిన మొక్కజొన్న పంటను మార్కెట్ యార్డ్ కి తీసుకొచ్చి 20 రోజులు అయితే కూడా గోదాములకు తరలించలేని చేతగాని ప్రభుత్వం అని విమర్శించారు.తక్షణమే అధిక మొత్తంలో లారీలను పెట్టి మొక్క జొన్న దాన్యం ను గోదాములకు తరలించాలని డిమాండ్ చేశారు. అక్కడనే మార్క్ఫెడ్ ఎండి తో చరవాణి లో మాట్లాడుతూ తక్షణమే కాంటా వేసిన మొక్కజొన్నలను గోదాములకు తరలించాలని డిమాండ్ చేశారు. లేని పక్షం లో పెద్ద ఎత్తున రైతులతో కలిసి పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీటీ దొడ్డి మాజీ సర్పంచ్ డాక్టర్ శివకుమార్, రైతులు వీరేష్, ఉత్తనూర్ గోవింద్, రమేష్, నరేష్, ఎల్లప్ప పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

1 పేజీ తరువాయి

## లంచం తీసుకుంటూ సిబిఐ అధికారులకు దొరికిపోయిన ఇన్స్పెక్టర్ పోస్టల్ గోపీనాథ్

ద్యోగులకు చెల్లించేందుకు వీలుగా నిధులు మంజూరి చేశారు. డబ్బులను ప్రయత్నం చేశారు. పరిణామాలను పసి గట్టిన పోస్టల్ ఇన్ స్పెక్టర్ గోపినాథ్ తాను తీసుకున్న డబ్బులను ట్రెజరర్ కు ఇచ్చి ఇవి లెక్కపెట్టమని చెప్పి కార్యాలయం గోడ దూకి ఆటోలో పరారయ్యాడు. ఫోన్ సిగ్నల్స్ ద్వారా గోపీనాథ్ కొత్తకోట మదనాపూర్ రోడ్డు వద్ద దూర ప్రాంతాలకు వెళ్లడానికి నిలిచి ఉన్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. తిరిగి వనపర్తి పోస్టల్ కార్యాలయానికి తీసుకువచ్చారు. రాత్రి మొత్తం విచారణ జరిపి శుక్రవారం ఉదయం రిమాండ్ కు తరలించారు. పోస్టల్ సూపరింటెండెంట్ పరారీలో ఉన్నట్లు గుర్తించారు. పట్టుబడిన పోస్టల్ ఇన్ స్పెక్టర్ గోపీనాథ్ కు బినామీ పేర్ల మీద పెద్ద ఎత్తున ఆస్తులు ఉన్నట్లు గుర్తించినట్టు తెలుస్తోంది. పోస్టల్ డిపార్ట్ మెంట్ లో జరిగిన వ్యవహారం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

## డీఆర్డీఓకు సమ్మె నోటీసు అందజేసిన ఐకేపీ వీఓఏ జేఏసీ



వనపర్తి, విజన్ ఆంధ్ర బ్యూరో మే 8: వనపర్తి జిల్లా ఐకేపీ వీఓఏ జేఏసీ ఆధ్వర్యంలో డీఆర్డీఓ మేడంకు సమ్మె నోటీసు అందజేశారు. వీఓఏల సమస్యల పరిష్కారం, పెండింగ్ డిమాండ్ల సాధన కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు నాయకులు తెలిపారు. వీఓఏలకు నెలకు రూ.20 వేల వేతనం, ఎస్ఈఆర్పీ ఉద్యోగులుగా గుర్తింపు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 18న జరిగే రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు, వీఓఏలు

## గన్ని బ్యాగుల సమస్యను పరిష్కరించాలి



పెబ్బేరు మే 8 ( విజన్ ఆంధ్ర )పెబ్బేరు వ్యవసాయ మార్కెట్లో గన్ని బ్యాగుల కొరత లేకుండా చూడాలని, లారీల కొరత లేకుండా చేయాలని, సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు.సిపిఎం పెబ్బేరు మండల హమాలీ సంఘం ఆఫీసులో పార్టీ సమావేశం ఆర్ భాస్కర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ఈ సందర్భంగా గన్ని బ్యాగులు ఎక్కువ లేనందున తేమశాతం వచ్చిన వరి కొనుగోలు చేయకపోవడంతో రైతులకు చాలా ఇబ్బందులు గురవుతున్నారు. మండుటెండల్లో రైతులు సౌకర్యాలు లేకపోయినా గన్ని బ్యాగులు లేకపోవడంతో రోజులు తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది వెంటనే గన్ని బ్యాగుల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వరి ధాన్యాల కొనుగోలు కేంద్రాల సమస్యపై మార్చి 11న వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నామని ఈ ధర్నాకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మండ్ల రాజు పెబ్బేరు శాఖ కార్యదర్శి మాజీ ఎంపీటీసీ జి బాలయ్య ఆర్ దేవన్న జయరాం లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.


## కృష్ణ బోర్డర్ చెక్పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ

– మక్తల్ సీఐ రామ్ లాల్



మాగనూర్, మే 8 (విజన్ ఆంధ్ర): రబి సీజన్ లో వరి కొనుగోళ్ల సమయంలో ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణకు అక్రమంగా ధాన్యం రాకుండా నిరోధించేందుకు, అలాగే బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు బోర్డర్ చెక్పోస్టను ఏర్పాటు చేయడం జరిగిందని మక్తల్ సీఐ రామ్ లాల్ తెలిపారు. కర్ణాటక, నారాయణపేట బోర్డర్ లోని కృష్ణ బోర్డర్ చెక్పోస్టును సీఐ రామ్ లాల్, కృష్ణ ఎస్ఐ నవీద్ తనిఖీ చేసి అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులను, సిబ్బందిని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూచెక్ పోస్ట్ వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, వాహనాల పూర్తి వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అవసరమైతే వీడియో రికార్డింగ్తో తనిఖీలు కొనసాగించాలని సూచించారు. అదేవిధంగా సరిహద్దు మార్గాలన్నింటిపై నిరంతర నిఘా ఉంచి, గ్రామీణ మార్గాలు సహా అన్ని ప్రవేశ దారుల్లో తనిఖీలు కట్టుదిట్టం చేయాలని తెలిపారు. అక్రమంగా వరి ధాన్యం రాకుండా, పశువుల అక్రమ రవాణా జరగకుండా ప్రతి వాహనాన్ని నిశితంగా పరిశీలించాలని ఆదేశించారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున్న తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు అక్రమ రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని తెలిపారు. సీఐతో పాటు కృష్ణ ఎస్సై నవీద్ ఉన్నారు.

## రైల్వే పనుల కారణంగా అలంపూర్ రూట్ మార్పు



అలంపూర్ మే 08( విజన్ ఆంధ్ర)అలంపూర్ వెళ్లే వాహనదారులకు రైల్వే శాఖ ముఖ్య గమనిక చేశారు. రైల్వే స్టేషన్ వద్ద మరమ్మతు పనులు జరుగుతున్న కారణంగా ప్రధాన రహదారిని తాత్కాలికంగా మూసివేశారు. అలంపూర్ వెళ్లే వాహనాలు ఇక నుంచి అలంపూర్ చౌరస్తా ఉండవెల్లి బూడిదపాడు కూడలిహా మీదుగా వెళ్లాలని తెలియజేశారు.

## జనగణనను విజయవంతం చేయాలి



గద్వాల మే 08(విజన్ ఆంధ్ర):జనగణనను విజయవంతం చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జనగణన-2027 కు సంబంధించి నిర్వహిస్తున్న స్వీయ గణన, ఇతర అంశాలపై శుక్రవారం హైదరాబాద్ నుంచి డైరెక్టర్ ఆఫ్ సెన్సెస్ భారతి హోళికేరి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణనకు సంబంధించి సూపర్వైజర్స్, ఎన్నుమరేటర్ లకు ఇప్పటికే శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినందున పకడ్బందీగా సెన్సెస్ ను పూర్తి చేయాలన్నారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ కు రెండు రోజులే మిగిలి ఉండడంతో ఆయా జిల్లాలలోని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, మహిళా స్వయం సహాయక సంఘాలు, తదితరులు పెద్ద ఎత్తున స్వీయ గణనలో పాలుపంచుకునేలా చూడాలన్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి సంబంధిత అధికారులతో కలిసి వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు 4963 మంది సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసుకున్నారన్నారు. ఒక్కో గ్రామపంచాయతీ కార్యదర్శికి 100 మందిని స్వీయ గణనలో పాల్గొనేలా లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందన్నారు. వీసీ అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ గణనకు సంబంధించి సూపర్వైజర్స్, ఎన్నుమరేటర్ లతో ఈనెల 9న సంబంధిత చార్జ్ అధికారులు గూగుల్ సమావేశం నిర్వహించి దిశనిర్దేశం చేయాలన్నారు. ఎన్నుమరేటర్ లకు గణనకు అవసరమైన కిట్స్, మోహన్, సిపిఓ పాపయ్య, గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, సెన్సస్ ప్రతినిధి సుల్తాన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని సభకు భారీగా తరలాలి

– బీజేపీ నేతల పిలుపు




పెబ్బేరు, మే 8 ( విజన్ ఆంధ్ర ):దేశ ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రానికి రానున్న నేపథ్యంలో పెద్ద సంఖ్యలో సభను విజయవంతం చేయాలని జిల్లా నాయకులు వేమారెడ్డి, కంచె ఆంజనేయులు, రాఘవేందర్ గౌడ్, రామకృష్ణ, శివ, టౌన్ అధ్యక్షుడు క్రాంతి కుమార్, సర్వేష్, గొనెల.అరవింద్, కార్తీక్, మోతే రాఘవేంద్ర తదితరులు కోరారు. పెబ్బేరు ప్రెస్ క్లబ్లో బీజేపీ నాయకులు శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ నెల 10వ తేదీ ఆదివారం దేశ ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రానికి రానున్న నేపథ్యంలో పెద్ద సంఖ్యలో సభను విజయవంతం చేయాలని బీజేపీ కార్యకర్తలు, హిందూ నాయకులకు వారు , మోడీ అభిమానులకు పిలుపునిచ్చారు. మూడు రాష్ట్రాల్లో బీజేపీ విజయంతో దేశవ్యాప్తంగా పార్టీకి ప్రజాదారణ పెరిగిందని, తెలంగాణలో కూడా రాజకీయ మార్పులకు నాంది పలికే సభ ఇదేనని నాయకులు పేర్కొన్నారు. తెలంగాణలో వచ్చే ప్రభుత్వం కూడా బీజేపీదేనని ధీమా వ్యక్తం చేశారు. దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ హిందూ దేవుళ్లపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, ఆమె వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హిందూ వ్యతిరేక ధోరణితో వ్యవహరిస్తోందని ఆరోపించారు. సీఎం తక్షణమే ఆమెపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రధాని మోడీ నాయకత్వంలో తెలంగాణకు వేల కోట్ల రూపాయల అభివృద్ధి నిధులు వచ్చాయని, ముఖ్యంగా రాష్ట్ర నుంచి వచ్చే ప్రతి పథకంలో, జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించిందని గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా ప్రజలు మోడీకి బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. ఈ సభకు వనపర్తి జిల్లా నుంచి ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాలు, రైలు సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలంతా స్వచ్ఛందంగా పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.

## ఆర్టీసీ కండక్టర్ విధులకు ఆటంకం కలిగించిన ప్రయాణికుడిపై కేసు నమోదు

వనపర్తి రూరల్ విజన్ ఆంధ్ర మే 08:ఇందిర గద్వాల డిపో కండక్టర్ గా పని చేస్తున్నారు. విదులలో బాగంగా శుక్రవారం ఉదయం గద్వాల బస్ స్టాండ్ లో బస్ నూ 33 ు 2476 లో డ్రైవర్ చిన్నపాగా సురేష్ తో కలిసి జనాలను ఎక్కించుకుని వనపర్తికి వస్తుండగా వనపర్తి మండలం కిష్టగిరి గ్రామ స్టేజ్ దగ్గర ఉదయం అందాజ 06:50 గంటలకు బస్ ఎక్కిన వడ్డే వెంకటయ్య తాడిపత్రి గ్రామానికి వ్యక్తి వయస్సు: 55 సంవత్సరాలు అతన్ని టికెట్ తీసుకొమ్మని కండక్టర్ చెప్పగా డబ్బులు లేవాని చెబితే, మరి బస్ ఎందుకు ఎక్కినవని అడిగితే, బుతూమాటలు తిట్టి, చంపుతానని బెదిరించి విదులకు ఆటంకం కలిగించినాడని కండక్టర్ ఇందిర రూరల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. రూరల్ ఎస్ఐ రిషికేశ్ కేసు నమోదు చేశారు.

## స్వీయ గణనను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి



నారాయణపేట ప్రతినిధి మే 8 (విజన్ ఆంధ్ర): జిల్లాలోని ప్రతి ఒక్కరూ స్వీయ గణన చేసుకోవాలని, అభివృద్ధికి మూలమైన జన గణనలో పాల్గొనాలని ఎవరికి వారు స్వయంగా వివరాలు నమోదు చేసుకునేలా అందుబాటులోకి తెచ్చిన ఆన్ లైన్ వెబ్ సైట్ ద్వారా తమ వివరాలను నమోదుచేసుకావాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక సూచించారు. జన గణన ప్రక్రియను సులభంగా, సమగ్రంగా, పారదర్శకంగా ్వహించేందుకు ప్రభుత్వం డిజిటల్ స్వీయ గణన విధానాన్ని అందుబాటులోకి తెచ్చిందని అన్నారు. ఆన్లైన్ ద్వారా ప్రజలు తమ వ్యక్తిగత, కుటుంబ వివరాలను వెబ్ పోర్టల్ లో కానీ , మొబైల్ యాప్ ద్వారా స్వయంగా నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించారని కలెక్టర్ తెలిపారు. ఈ నెల 10వ తేదీ వరకు స్వీయ నమోదు చేసుకోవచ్చని సూచించారు. జన గణనకు సంబంధించిన సమాచారాన్ని 15 నిమిషాల వ్యవధిలో పూర్తి చేసుకోవచ్చని అన్నారు. వివరాలు నమోదు చేసిన అనంతరం ప్రత్యేకమైన సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐడి (ఎస్ ఈ ఐ డి) జారీ చేయబడుతుందని తెలిపారు. ప్రభుత్వంచే నియమించబడిన ఫీల్డ్ ఎన్యుమరేటర్లు మే 11 నుంచి జూన్ 9వ తేదీ మధ్యకాలంలో క్షేత్రస్థాయిలో ఇంటికి వచ్చిన సమయంలో వారికి సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐ.డి నెంబర్ తెలియజేయాలని సూచించారు. ప్రజలు తమ వివరాలను ప్రస్తుతం ఆన్లైన్ పోర్టల్ ద్వారా స్వీయ నమోదు చేసుకుంటే, ధృవీకరణ సమయంలో వారు ఇంట్లో భౌతికంగా ఉండాల్సిన అవసరం ఉండదని, ఆన్‌లైన్‌లో నమోదు చేసిన సమాచారాన్ని సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐ.డి ద్వారా ఎన్యూమరేటర్ పరిశీలించి ధృవీకరిస్తారని అన్నారు. దీనివల్ల ఉద్యోగరీత్యా ఇతర ప్రాంతాల్లో ఉండే వారు, విద్యార్థులు, వలస కార్మికులు, ప్రయాణాల్లో ఉన్న ప్రజలు కూడా జనగణనలో వివరాలు నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించారని కలెక్టర్ తెలిపారు. అయితే, స్వీయ గణనలో ఖచ్చితమైన చిరునామా, సరైన వివరాలు నమోదు చేయాలని, వీటి ఆధారంగానే ఎన్యూమరేటర్లను నియమించడం జరుగుతుందన్నారు. జనగణన ప్రక్రియలో సాంకేతికతను వినియోగించి సమగ్రతను పెంచడం, ప్రతి పౌరుడి వివరాలు జన గణనలో చేరేలా చూడడమే లక్ష్యంగా ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన డిజిటల్ స్వీయ గణన ప్రక్రియను జిల్లాలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ప్రతి ఒక్కరి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని భరోసా కల్పించారు. సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, సమగ్ర అభివృద్ధి సాధించేందుకు ఎంతగానో దోహదపడే జన గణనలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని, జిల్లాలో ఈ ప్రక్రియ విజయవంతం అయ్యేందుకు జిల్లా ప్రజలు సహకరించాలని కలెక్టర్ కోరారు.

## ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని .. వినతిపత్రం అందజేత

చారకొండ,మే08(విజన్ఆంధ్ర): తమ గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యార్థంకల్వకుర్తి నుండి వయా పల్లి,ఎర్రవల్లి,గోకరాం,చంద్రాయినపల్లి,చారకొండ వరకు ఆర్టీసీ



బస్సును ఉదయం,సాయంత్రం పునరుద్ధరించాలని కల్వకుర్తి డిపో మేనేజర్ సుభాషిణికి శుక్రవారం గ్రామ సర్పంచ్ చిలికేశ్వరం శంకర్ ముదిరాజ్ వినతి పత్రం సమర్పించారు. అందుకు డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే బస్సును మీ గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకుస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సాంబయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంగరి శివశంకర్, రాంబాబు,పాల్గొన్నారు.

# ఉచిత పశు వైద్య శిబిరం









బల్మూరు, మే 8 (విజన్ ఆంధ్ర): ఈరోజు శుక్రవారం నాడు ,"ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా మన బల్మూరు మండలం,తుమ్మనపేట గ్రామంలో ఆవులు, గేదెల్లో సంతానోత్పత్తి శిబిరం, మేలు జాతి దూడల ప్రదర్శన, పశుగ్రాస విత్తనాల పంపిణీ మరియు వివిధ రకాల గడ్డి జాతుల ,వేసవికాలంలో పశువుల రక్షణపై ప్రత్యేక దృష్టి గురించి వివరించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుమ్మనిపేట గ్రామ సర్పంచ్ పుట్ట సురేష్ గారి చేతుల మీద ప్రారంభించడం జరిగింది,ఈ కార్యక్రమంలో బల్మూరు మండల పశువైద్యాధికారి డాక్టర్ అనిల్, తుమ్మనపేట పశు వైద్యాధికారి డాక్టర్ మహేశ్వరి, తుమ్మనపేట ఉపసర్పంచ్ రాజు ,మాజీ సర్పంచ్ తిరుపతిరావు ,మాజీ ఎంపిటిసి సుధాకర్ గౌడ్, వార్డు మెంబర్లు, పారా వెటర్నరీ సిబ్బంది కిషోర్, మంజు, వెంకటయ్య, కరీం ,ఎల్ల గౌడ్ ,గోపాలమిత్రులు తిరుపతయ్య ,పర్వతాలు మరియు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు

**పశువుల ఆరోగ్యాన్ని కాపాడేందుకుకృషిచేద్దాం.** ఊట్కూర్, మే 8 ( విజన్ ఆంధ్ర) పశువుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సకాలంలో వ్యాధి నివారణ టీకాలు వేయించి పశుసంపదను పెంచుదామని పశు వైద్యాధికారులు యమునా, సాయి వరుణ్,ఊట్కూర్ ఉప సర్పంచ్ రమేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు డి. యగ్నేశ్వర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎం. భరత్ అన్నారు. శుక్రవారం ఊట్కూర్ మండల కేంద్రంలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగాపశుసంవర్ధక, మత్స్యశాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

## బింగిదోడ్డిలో ఉచిత పశు గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం

అయిజ మే 08(విజన్ ఆంధ్ర):జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం బింగిదొడ్డి గ్రామపంచాయతీ పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక భాగంగా శుక్రవారం ఉచిత పశు గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పాడిపశువులకు మినరల్ మిక్చర్ దుడలకు నట్టల నివారణ మందులు ఎదకురాని పశువులను పరీక్షించి ఎదకు వచ్చేటట్టు టాబ్లెట్లు ఇవ్వడం జరిగింది.

## గురుకుంటలో ఉచిత పశువైద్య శిబిరం

జడ్చర్ల / నవాబ్ పేట, (విజన్ ఆంధ్ర), మే 8:

నవాబుపేట మండలం, గురుకుంట గ్రామంలో శుక్రవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ రవీందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ హర లింగం ప్రారంభించారు.

## సబ్-రిజిస్ట్రార్ కార్యాలయము ప్రారంభంలో వ్యవసాయ మార్కెట్ నిర్లక్ష్యం

వనపర్తి విజన్ ఆంధ్ర బ్యూరో మే 08:గత ప్రభుత్వ హయంలో నిర్మించిన రైతుల కొరకు నిర్మించిన సమీకృత భవనం పాత వ్యవసాయ మార్కెట్ లో ఎట్టకేలకు 4 సం.రాల తర్వాత రైతులకు కాకుండ మొదటి ప్లోరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయము మరియు దాని అనుబంద దస్తావేజుల లేఖరులకు కేటాయించడము, గ్రౌండ్ ఫ్లోరు లోని దుకాణాలు, బాంక్విట్ హాల్ ఇతరులకు వ్యయసాయ మార్కెట్ కు సంబందములేని వారికి కేటాయించడం సరియైనది కాదు. ఈ రోజు వనపర్తి శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్, వ్యవసాయ మార్కెట్ అధ్యక్షులు మరియు ఇతరులు శుభ్రం చేయని పరిసరాలతో సబ్-రిజిస్ట్రార్ కార్యాలయము ప్రారంభించారు. విశాలమైన ప్రాంగణం శుభ్రత లోపించి ధుమ్మూ-ధూళీలతో చెత్త-చెత్తగా కనిపించి క్లీన్ ఢ గ్రీన్ లోపించడము, జిల్లా కలెక్టరు కూడ ఈ విషయంలో దృష్టి పెట్టకపోవడం దురదుష్టకరం.కొత్తలోనే ఈ పరిస్థితి ఉంటే రోజు కామన్ స్థలాల శుభ్రము ఎలా? మరుగు దొడ్ల పరిస్థితి ఏంటి? దీనిపై వ్యవసాయ కమిటి స్పందించాల్సిన అవసరం వుంది. శుచి-శుభ్రత కొరకు తగిన సిబ్బందిని నియమించాలి. లేనిచో ఇంత మంచి ప్రభుత్వ భవనం రోజువారి రద్దీతో పాడైపోయే అవకశం ఎంతైనా వుంది. భాధ్యతగల జిల్లా కలెక్టర్ దీని పర్యవేక్షించాలని కోరుతున్నాను.

## పూర్వ కలెక్టర్ కు ఘనంగా వీడ్కోలు



నాగర్ కర్నూలు జిల్లా (విజన్ ఆంధ్ర) మే 08 నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్గా 2 సంవత్సరాల పాటు జిల్లా కలెక్టర్గా సేవలందించి, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే నిర్వహించిన ఐఏఎస్ ల బదిలీల్లో ఖైరతాబాద్ జోనల్ కమిషనర్గా బదిలీపై వెళ్లిన నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్కు శుక్రవారం సాయంత్రం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్లోని ప్రదాన సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ ,వివిధ శాఖల ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు కలెక్టర్కు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు కలెక్టర్ సేవలను కొనియాడుతూ జిల్లా కలెక్టర్ పరిపాలనా దక్షత, ప్రజల పట్ల చూపిన సేవాభావాన్ని, విద్యా , వైద్య సేవలపై జిల్లాలో పర్యటించి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు అధికారులు ప్రశంసించారు.ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన జిల్లా కలెక్టర్, ప్రస్తుత ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో పనిచేసిన కాలం తన జీవితంలో ఎంతో ప్రత్యేకమైందని తెలిపారు.తన పదవీకాలంలో జిల్లాలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, మీడియా ప్రతినిధులు అందించిన సహకారం మరువలేనిదని బదిలీపై వెళ్లిన కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, ఆర్డీవోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన -ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో సమావేశం

నాగర్ కర్నూల్ జిల్లా (విజన్ ఆంధ్ర) మే 08 తెలంగాణ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా నాగర్ కర్నూలు జిల్లా మత్స్యశాఖ అధికారి అడిషనల్ డైరెక్టర్ నరసింహారావు ఆధ్వర్యంలో చెరువులలో కలుపు మొక్కల నివారణ, చేపలలో వ్యాధులు-నివారణ మరియు చేపల ఉత్పత్తిని పెంచడం అనే అంశం పైన నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని వెలమ ఫంక్షన్ హాల్ లో జిల్లాలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అగ్రికల్చర్ ఏడి యశ్వంతరావు ఆర్టికల్చర్ ఏడి వెంకటేశం మరియు పెబ్బేరు ఫిషరీస్ కళాశాల లెక్చరర్ శాంతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లెక్చరర్ శాంతి మాట్లాడుతూ... మత్స్యకారులు చెరువులలో కలుపు మొక్కలను ఎలా నివారించుకోవాలి. చేపలకు వ్యాధులు సోకినట్టు అయితే వాటిని ఎలా గుర్తించాలి, నివారణ కొరకు ఎవరిని సంప్రదించాలని, చాపలను ఎలా అభివృద్ధి చేసుకోవాలని అంశం పైన క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిస్టిక్




మత్స్యశాఖ సీనియర్ అసిస్టెంట్ అచ్చన్న, సిబ్బంది రాజ్ కుమార్, రావుల్, నవీన్, గోపాల్. డీ ఎఫ్ సి ఎస్ చైర్మన్ వాకిటి ఆంజనేయులు డైరెక్టర్స్, క్యాసారపు వెంకటయ్య, అజ్జమోని నరసింహ, భీమనమోని వెంకటయ్య, గౌడుగు బాలచందర్, ఆవుల ఈశ్వర్, మంజుల రాముడు, సొసైటీ అధ్యక్షులు, కార్యదర్శులు మత్స్యకారులు కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ జిల్లా ,పట్టణ, మండల అధ్యక్షుల కోసం ఈ నెల 11 నుంచి దరఖాస్తుల ప్రక్రియ షురూ




వనపర్తి విజన్ ఆంధ్ర బ్యూరో మే 08:కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్న మైనార్టీ సమాజమంతా కాంగ్రెస్ పార్టీ శ్రేయస్సుకోసం, పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని ఏఐసీసీ మైనార్టీ మొహమ్మద్ అబ్జర్వర్ మోయిజ్ అన్నారు. శుక్రవారం ఏఐసీసీ మైనార్టీ మొహమ్మద్ అబ్జర్వర్ మోయిజ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయానికి మొట్టమొదటిసారి రావడంతో మైనార్టీ నాయకులు ఘన స్వాగతం పలికి, శాల్వా పూల బొకేతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఏఐసీసీ మైనార్టీ మహమ్మద్ , వనపర్తి జిల్లా మైనార్టీ సెల్ అబ్జర్వర్ గా మోయిజ్ రావడం తో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి శాలువాతో సన్మానించారు. వనపర్తి జిల్లాకు సంబంధించిన అన్ని మండలాల, ఆయా మున్సిపాలిటీ మైనార్టీ సెల్ నాయకులు పనిచేస్తున్న తీరు, పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఏఐసీసీ మైనార్టీ మహమ్మద్, వనపర్తి జిల్లా మైనార్టీ విభాగ అబ్జర్వర్ మోయిజ్ మాట్లాడుతూ... జిల్లా, పట్టణ, మండలాల మైనార్టీ సెల్ విభాగంలో పనిచేసేందుకు ఆసక్తి ఉన్న ఆశావాహులందరూ దరఖాస్తు చేసుకోవాలని కోరమైందన్నారు. నూతన కార్యవర్గం ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నట్టు తెలిపారు. ఈనెల 11 నుంచి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమై 20వ తేదీ వరకు ముగుస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర మైనార్టీ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ రియాజుద్దీన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు శంకర్ ప్రసాద్ ,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎండి బాబా, కమ్మర్ రెహమాన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మాచారి, పలువురు ఉన్నారు.

## పీఎం శ్రీసమ్మర్ క్యాంపులు

1 పేజీ తరువాయి

నారాయణపేట, మే 8 (విజన్ ఆంధ్ర):వేసవి సెలవులను విద్యార్థుల భవిష్యత్ వికాసానికి వేదికగా మలుస్తూ నారాయణపేట జిల్లాలోని 17 పీఎం శ్రీ పాఠశాలల్లో ప్రత్యేక సమ్మర్ క్యాంపులు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి, ఎక్స్-అఫిషియో జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్ సమగ్ర శిక్ష శ్రీ గోవిందరాజు తెలిపారు. మే 11 నుంచి మే 25 వరకు ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ క్యాంపులు నిర్వహించనున్నట్లు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు.విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడం, సృజనాత్మకతకు పదును పెట్టడం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడం, శాస్త్రీయ దృక్పథం అలవర్చడం, కళా-క్రీడా నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ప్రధాన లక్ష్యంగా ఈ క్యాంపులను రూపొందించినట్లు పేర్కొన్నారు. ఎంపిక చేసిన పీఎం శ్రీ పాఠశాలలతో పాటు సమీప ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కూడా పాల్గొనే అవకాశం కల్పించడం విశేషం.ఆటపాటలతో నేర్పు... ఆనందంతో అభ్యాసం... అనుభవంతో విజ్ఞానం అనే భావనతో ఈ సమ్మర్ క్యాంపులకు రూపకల్పన చేసినట్లు డీఈఓ తెలిపారు. పుస్తకాలకే పరిమితం కాకుండా విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం, సామాజిక చైతన్యం పెంపొందేలా విభిన్న కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

**ప్రతిభకు పదును పెట్టే వినూత్న కార్యక్రమాలు:** 15 రోజుల పాటు జరిగే ఈ క్యాంపుల్లో సంగీతం, శాస్త్రీయ నృత్యం, జానపద కళలు, చిత్రలేఖనం, కథా రచన, కథా వినిపింపు కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. కుట్టు, అల్లిక, చేతిపనులు వంటి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలతో పాటు వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాల పెంపుపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు.అదే విధంగా చెస్, ఇండోర్ గేమ్స్, క్రీడా పోటీలు, యోగా, ఫిట్‌నెస్ కార్యక్రమాలు విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించనున్నాయి. గణిత నమూనాలు, టీచింగ్-లెర్నింగ్ మెటీరియల్ తయారీ, సాధారణ సైన్స్ ప్రయోగాలు, క్విజ్ పోటీలు, మాక్ పార్లమెంట్, చర్చా వేదికలు వంటి కార్యక్రమాల ద్వారా శాస్త్రీయ ఆలోచనలకు ప్రోత్సాహం అందించనున్నారు.భారతీయ భాషా ఉత్సవ్ కార్యక్రమాలు, భాషా నైపుణ్యాల అభివృద్ధి, స్థానిక కళలు, సంస్కృతి, వారసత్వంపై అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు క్యాంపు సమయంలో ఆరోగ్యకరమైన అల్పాహారం, స్వచ్ఛమైన తాగునీరు, పరిశుభ్రమైన వాతావరణం, భద్రతా పర్యవేక్షణ వంటి అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు వెల్లడించారు.

**ప్రధానోపాధ్యాయులే క్యాంప్ ఇన్‌చార్జ్‌లు:** ప్రతి పీఎం శ్రీ పాఠశాలలో సంబంధిత ప్రధానోపాధ్యాయుడు క్యాంప్ ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తారని డీఈఓ తెలిపారు. విద్యార్థుల హాజరు, కార్యక్రమాల అమలు, భద్రత, రికార్డుల నిర్వహణ వంటి అంశాలను ప్రతిరోజూ పర్యవేక్షిస్తూ క్యాంపులను సమర్థవంతంగా నిర్వహించనున్నట్లు చెప్పారు.

**"వేసవి సెలవులు విజ్ఞాన వేదిక కావాలి"** ఈ సమ్మర్ క్యాంపులు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, భవిష్యత్ విద్యాభ్యాసానికి బలమైన పునాది వేస్తాయని డీఈఓ శ్రీ గోవిందరాజు పేర్కొన్నారు. జిల్లాలోని విద్యార్థులు ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అధిక సంఖ్యలో పాల్గొనాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించాలని కోరారు."వేసవి సెలవులు కేవలం విశ్రాంతికే కాదు... విజ్ఞానానికి, వినోదానికి, వ్యక్తిత్వ వికాసానికి వేదిక కావాలి" అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.